www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 29 జూలై 2023
5
ఏలూరు

ఐటిడిఎ పిఒగా సూర్యతేజ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

కెఆర్.పురం ఐటిడిఎ పిఒగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న మల్లవరపు సూర్యతేజను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటిడిఎకు గత కొంతకాలంగా ఐఎఎస్ కేడర్ పిఒ నియామకం చేపట్టడం లేదు. సూర్యతేజను నియమించడం పట్ల గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐఎఎస్ స్థాయి అధికారి లేకపోవడంతో నిర్వాసితుల సమస్యలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ సమస్యలు, ఐటిడిఎ పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇన్‌ఛార్జి పిఒల వల్ల ఇప్పటివరకు అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం వచ్చిన పిఒ ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

ముంపులోనే పొలాలు..!

ముదినేపల్లిలో నీటమునిగిన వరి చేలు

రెండు జిల్లాల్లోనూ వరద నుంచి తేరుకోని వేలాది ఎకరాలు
'పశ్చిమ'లో 4,700 ఎకరాల్లో వరినాట్లు మునక
ఏలూరు జిల్లాలో 4,230 ఎకరాలు
ముదినేపల్లి మండలంలో అధికంగా దెబ్బతిన్న పంటలు
లంకగ్రామాల రైతుల్లో తీవ్ర ఆందోళన
మళ్లీ గోదావరి ఉగ్రరూపం
పునరావాసానికి తరలుతున్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అన్నదాత పరిస్థితి అయోమయంగా మారింది. ఖరీఫ్‌సాగులో ఆదిలోనే కోలుకోని దెబ్బతగిలింది. గోదావరి వరద, ఎడతెరిపిలేని వర్షాలకు రెండు జిల్లాల్లోనూ వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. ఇప్పుడిప్పుడే నాట్లు వేసిన పొలాలు మునిగిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో పెట్టుబడులు కోల్పోయి ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా ఖరీఫ్‌లో 2.53 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. 11,067 ఎకరాల్లో నారు మడులు వేశారు. ఇప్పటి వరకూ 61 వేల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. ఇంకా దాదాపు లక్షా 90 వేల ఎకరాల్లో నాట్లు పూర్తికావాల్సి ఉండగా పొలాల్లో వరద నీరు చేరడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వరదకు 265 ఎకరాల్లో నారుమడులు, 4,700 ఎకరాల్లో వరినాట్లు నీటమునిగాయి. ఈ లెక్కలు అధికారులు చెబుతున్నవి. వాస్తవానికి నీటమునిగిన పొలాలు చాలా ఎక్కువగానే ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. నాట్లు వేసిన రైతులు ఇప్పటికే నారుమడి, దమ్ము, నాట్లు వేసేందుకు ఇలా ఎకరాకు దాదాపు రూ.15వేల వరకూ పెట్టుబడి పెట్టారు. ముంపులో ఉన్న వరినాట్లు వేసిన పొలాలు దెబ్బతింటే ప్రమాదం ఏర్పడటంతో రైతులు ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సాగులో ఆదిలోనే నష్టాలు మిగల్చడంతో అన్నదాత తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఏలూరు జిల్లాలోనూ వరిపంట పెద్దఎత్తున నీటమునిగింది. ఈ జిల్లాలో వ్యవసాయాధికారులు ముంపునకు సంబంధించిన వివరాలను అధికారికంగా చెప్పడం లేదు. ఈ జిల్లాలో 93వేల ఎకరాల్లో వరినాట్లు వేయగా, 4,230 ఎకరాలు నీటమునిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. భీమడోలు మండలంలో 550 ఎకరాలు నీటమునిగాయి. ముదినేపల్లి మండలంలో 15వేల ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేపట్టారు. ఇక్కడ దాదాపు పదివేల ఎకరాల్లో పంట నీటమునిగినట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితి స్పష్టంచేస్తోంది. ఉంగుటూరు, నిడమర్రు, దెందులూరు మండలాల్లోనూ వరద ముంపుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొల్లేరుకు వరదనీరు పోటెత్తడంతో పరివాహక ప్రాంతాలను ఆనుకుని ఉన్న పొలాలన్నీ నీటమునుగుతున్నాయి. లంకగ్రామాల్లోనూ వరదకు పంటలు నీటమునుగుతున్నాయి. ఆచంట, యలమంచిలి వంటి మండలాల్లో ఇప్పటికే పలుచోట్ల పొలాలు ముంపుకు గురయ్యాయి. దీంతో లంకగ్రామాల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మళ్లీ గోదావరి ఉగ్రరూపం

గోదావరి వరద మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. గురువారం తగ్గినట్టే తగ్గి శుక్రవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద నీటిమట్టం 51 అడుగులకు చేరింది. తెల్లవారేసరికి మరో ఐదారు అడుగులు వరద పోటు పెరిగే పరిస్థితి ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. పోలవరం ఎగువ కాఫర్‌డ్యాం వద్ద సైతం 34.300 మీటర్ల నీటిమట్టం నమోదైంది. వరద పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం కుక్కునూరులోని 'ఎ' బ్లాక్, రామాలయం సెంటర్, దాసరి బజార్, రజకబజార్ ప్రాంతాలకు చెందిన 200 కుటుంబాలను కివ్వాక పునరావాస కాలనీకి తరలించారు. కౌండిన్య ముక్తికి చెందిన దాదాపు 50 కుటుంబాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. వెంకటాపురం గ్రామం, ఎస్‌సి కాలనీకి మధ్య రోడ్డుపైకి వరద నీరు చేరడంతో ఆ గ్రామాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేలేరుపాడు మండలంలోనూ పలు గ్రామాల ప్రజలను ఖాళీచేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన స్థానిక ఎంఎల్‌ఎ తెల్లంబాలరాజును అఖిలపక్షం ఆధ్వర్యంలో వేలేరుపాడులో నాయకులు, స్థానిక ప్రజానీకం అడ్డుకున్నారు. తమకు పరిహారం ఎప్పుడిస్తారంటూ నిలదీశారు. ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని చెప్పడంతో అంతా తమ ఆందోళనను విరమించారు.

పోలవరంలో గోదావరి ఉధృతి

ఉధృతంగా గోదావరి

వణుకుతున్న ముంపు మండలాల ప్రజలు - సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ప్రజాశక్తి - పోలవరం

రెండు రోజులుగా పెరుగుతూ వస్తున్న గోదావరి నీటి మట్టం శుక్రవారం నిలకడగా ఉంది. పోలవరం ప్రాజెక్టులో అదనంగా వస్తున్న 11,51,225 లక్షల క్యూసెక్కుల గోదావరి వరద జలాలను జల వనరుల శాఖ అధికారులు దిగువకు విడుదల చేశారు. పోలవరంలో గోదావరి నీటిమట్టం 24.077 మీటర్లకు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 33.320 మీటర్లు, స్పిల్‌వే దిగువన 24.980 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఎగువ కాపర్ డ్యామ్‌కు ఎగువన 34.270 మీటర్లు, దిగువ కాపర్ డ్యాం వద్ద 24.480 మీటర్ల నీటిమట్టం నమోదైంది.

కుక్కునూరు:పది రోజులుగా తగ్గుతూ పెరుగుతూ దోబూచులాడుతున్న గోదావరి వరద శుక్రవారం ఉదయం 47 అడుగులున్న వరద క్రమంగా పెరుగుతూ 51 అడుగులకు చేరుకుంది. భద్రాచలం వద్ద వరద తగ్గినా మండలంలో ఏ మాత్రమూ తగ్గడంలేదు. దీనికి తోడు ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు వదులుతుండటంతో వరద మరింత పెరుగుతుందని జిల్లా, మండల అధికారులు ముంపు మండలాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే కుక్కునూరు 'ఎ' బ్లాక్‌కు చెందిన బాధితులు కివ్వాక పునరావాస కేంద్రానికి వెళ్లారు. శుక్రవారం మండలంలోని ఎల్లప్పగూడెం గ్రామానికి చెందిన 60 కుటుంబాలను మద్రిపాడు ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి, కుక్కునూరు రామాలయం సెంటర్, రజకబజారు, దాసరి బజారుకు చెందిన 200 కుటుంబాలను అధికారులు కివ్వాక పునరావాస కేంద్రానికి తరలించారు. వరద ఉధృతి పెరుగుతున్నందున కౌండిన్యముక్తి, బాపనగూడెం, గొల్లగుప్ప, బెస్తగూడెం ఎస్‌సి కాలనీల్లోని బాధితులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. వరద ముంపు వల్ల ఇప్పటికే సీతారామ నగరం, శ్రీధర, ముత్యాలంపాడు, వింజరం, దాచారం, కుకునూరు గ్రామాల్లోని రహదారులపైకి వరద నీరు చేరి 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం, వెంకటాపురం ఎస్‌సి కాలనీ మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి పెరుగుతుండటం రాత్రికి 58 నుంచి 60 అడుగులకు చేరుతుందని అధికారులు చెబుతుండటం, శబరి నది ఉధృతంగా పోటెత్తడం, పోలవరం ప్రాజెక్టు వద్ద నిర్మించిన కాపర్ డ్యామ్ బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల మండలానికి గోదావరి వరద ముప్పు పొంచి ఉందని మండల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా భయం భయంగా గడుపుతున్నారు.

రహదారిపై ఆందోళన చేస్తున్న నాయకులు

నిర్వాసితులకు న్యాయం చేయాలని

ఎంఎల్‌ఎను అడ్డుకున్న గిరిజనులు

రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - వేలేరుపాడు

నిర్వాసితులకు న్యాయం చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మండలంలోని భూదేవిపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గోదావరి వరదలు మండలాన్ని ముంచడంతో అనేక ఇబ్బందులు పడుతున్న వరద బాధితగ్రామాల పర్యటనకు వచ్చిన పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజును అఖిలపక్షం ఆధ్వర్యంలో అడ్డుకునేందుకు భూదేవిపేట ప్రధాన రహదారిపై నిర్వాసితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా వద్దకు వచ్చిన ఎంఎల్‌ఎను అడ్డుకుని వరదలు మండలాన్ని ముంచెత్తి పది రోజులైనా ఇప్పటి వరకూ ఏ ప్రజా ప్రతినిధీ రాలేదని, ఇప్పుడెందుకు వచ్చారని, గతేడాది వచ్చిన వరదల నష్ట పరిహారం ఏడాది గడిచినా పూర్తిస్థాయిలో రాలేదని, ప్రతీ ఏడాదీ వచ్చే గోదావరి వరదలకు ఈ బాధలు పడలేమని ఎంఎల్‌ఎని నిలదీశారు. తమకు సమాధానం చెప్పాలని నినాదాలు చేయడంతో స్పందించిన ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు ధర్ముల రమేష్, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు అశోక్, సంజీవులు, కాంగ్రెస్ నాయకులు సత్తిపండు, తమ్మయ్య, సిపిఐ నాయకులు రాము, దారయ్య, జనసేన నాయకులు ఆదినారాయణ, సంజయ్, ఎంఎల్ నాయకులు చంద్రరావు పాల్గొన్నారు.

30న కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

పెదపాడు:రైతాంగ సమస్యలపై ఈ నెల 30న విజయవాడలో జరుగుతున్న కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. కొత్తూరుసెంటర్‌లో సదస్సు ప్రచార పోస్టర్లు, కరపత్రాలతో రైతుసంఘం నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో జరుగుతున్న ఈ సదస్సులో జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆయా సంఘాల అఖిలభారత నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని చెప్పారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కేంద్రం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పక్షాలుగా ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతాంగ ఉద్యమాన్ని బలపర్చాలని కోరారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలని కోరారు. జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులకు పంట రుణాలు, నష్టపరిహారాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, కౌలురైతులు పాల్గొన్నారు.

వరద తగ్గగానే నష్టం నమోదు : డిఆర్‌ఒ

ఏలూరు:జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను వరద ప్రభావం తగ్గిన తరువాత గణన చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్.మూర్తి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఛైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, తదితర పంటలు నీట మునిగాయని, పొలాల్లో వరద నీరు తగ్గిన తరువాత పంట నష్టం గణన చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను డిఆర్‌ఒ ఆదేశించారు. జిల్లాలో ఇ-క్రాప్ బుకింగ్ క్షేత్రస్థాయిలో జియో టాగింగ్ విధానం ద్వారా చేపడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలుకు గోనె సంచుల కొరత లేకుండా చూడాలని సభ్యులు కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిఆర్‌ఒ ఆదేశించారు. ఛైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆక్వా జోన్‌లోని కొంతమంది ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ సొమ్ము జమ కావడంలేదని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చామని, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ సొమ్ము అందించాలని కోరారు. సాగు నీటి కాల్వల్లో కిక్కీస, గుర్రపుడెక్క, తూడు తొలగించాలని, శివారు భూములకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వారైతులు విద్యుత్ సబ్సిడీ కోసం అందిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సాగు నీటి కాల్వల్లో కిక్కీస, గుర్రపుడెక్క, తూడు తొలగించాలని, శివారు భూములకు సాగునీరందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ధర్నా చేస్తున్న అఖిలపక్షం నాయకులు

విద్యుత్ భారాలు ఉపసంహరించాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

విద్యుత్ ట్రూ అప్, సర్దుబాటు, అదనపు ఛార్జీలు రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని కోరుతూ ఏలూరు నగర అభివృద్ధి కమిటీ, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్‌ఇ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాద్దేశించి సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. ప్రతిఏటా రూ.రెండు వేల కోట్ల నుండి రూ.2,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్తు సంస్కరణల చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయడం వల్ల విద్యుత్ ఛార్జీలు భారీగా పెరుగుతున్నాయని విమర్శించారు. సర్దుబాటు, ట్రూ ఆఫ్, అదనపు సర్వీసు ఇలా రకరకాల పేర్లతో అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సంస్థల నుండి యూనిట్ ఖరీదు మూడు రూపాయలుండగా అదానీ కార్పొరేట్ సంస్థల వద్ద రూ.పది నుండి రూ.15కు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని తప్పుబట్టారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికే రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లు అదాని సంస్థ తయారు చేసిందని, అదాని సంస్థ నుండి రూ.ఐదు వేల నుండి రూ.పది వేలు ఖర్చుతో స్మార్ట్ మీటర్లు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకయ్యే ఖర్చును విద్యుత్ వినియోగదారుల నుండే వసూలు చేయడానికి రంగం సిద్ధం చేసిందని దుయ్యబ ట్టారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు మళ్లీ కరెంటు చార్జీలను కూడా పెంచడం వల్ల ప్రజల పరిస్థితి గోరు చుట్టుపై రోకలి పోటులా తయారైందన్నారు. అనంతరం విద్యుత్తు శాఖ జిల్లా అధికారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర అభివృద్ధి కమిటీ నాయకులు అడ్వకేట్ కట్ట సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దండుబోయిన చంద్రశేఖర్, మండల అధ్యక్షులు ఉప్పు మురళీకృష్ణ, నాయకులు కోసూరి చంద్రకాంతమ్మ, సిపిఎం నాయకులు జి.కోటేశ్వరరావు, జి.ఏసుబాబు, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు బి.జగన్నాధరావు, వి.సాయిబాబు, సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యులు తెర్ల శ్రీను, కొండేటి విక్రమ్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

బైక్ యాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన హాస్టల్ విద్యార్థుల సమస్యలపై చేపట్టిన బైక్ యాత్ర శుక్రవారం జంగారెడ్డిగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద గిరిజన వసతి గృహాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి లెనిన్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన బిడ్డలకు విద్య అందని ద్రాక్షలా మారుస్తుందన్నారు. గిరిజన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. గృహాల్లో ఇన్‌ఛార్జి అధికారులను మార్పు చేసి పర్మినెంట్ అధికారులను నియమించాలని కోరారు. గిరిజన వసతి గృహాల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజన వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ సర్వేశ్వర రావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు ఎం.వినయ్, ఎం.మంగరాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం.వెం కటరాజు, ఎం.రాజేష్, చంటి రాజు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

పరిశ్రమల బోర్డులోని పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో నిరుద్యోగ యువత స్వయం ఉపాధి దరఖాస్తులను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిఎంఇజిపి పథకంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డుకు 86 మంది దరఖాస్తులు సమర్పించగా వాటిలో 45 దరఖాస్తులు బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉండడం, 27 దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించడంపై అధికారులు, బ్యాంకర్ల తీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దరఖాస్తుల్లో చిన్న, చిన్న పొరపాట్లు ఉంటే ఆ దరఖాస్తుదారునికి సరైన మార్గదర్శకత్వం చేసి, బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని మంజూరు చేయించాల్సిన బాధ్యత కెవిఐబి అధికారులపై ఉందని, ఈ విషయంలో నిర్లిప్తత ప్రదర్శించిన కెవిఐబి అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇదే పనితీరు కనబరిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వెంటనే బ్యాంకర్ల వద్ద తిరస్కరణకు గురైన దరఖాస్తులు, పెండింగ్‌లో దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి మంజూరు ప్రక్రియ చేపట్టాలన్నారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి మండలంలో 75 ఎకరాల్లో ఏర్పాటుచేయనున్న పారిశ్రామిక వాడలో వివిధ విభాగాలకు సంబంధించి ఏర్పాటు చేసే పారిశ్రామిక యూనిట్లపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 125 దరఖాస్తులు అందగా, సింగిల్‌విండో విధానం ద్వారా 119 దరఖాస్తులకు అనుమతులు జారీ చేశామన్నారు. మిగిలిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ పి.ఏసుదాసు, డిపిఒ టి.శ్రీనివాస విశ్వనాధ్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి, జెసి, ఇతర అధికారులు

ముంపులో 31 నిర్వాసిత ప్రాంతాలు

2700 కుటుంబాలపై వరద ప్రభావం
మూడు పునరావాస కేంద్రాలకు తరలింపు
గతేడాది వరదలకు దెబ్బతిన్న 1280 ఇళ్లకు పరిహారం పెండింగ్
సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్
మానవీయకోణంలో బాధితులకు సాయం చేయాలన్న సిఎం
వరదబాధిత కుటుంబాలకు రూ.రెండు వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లాలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా పూర్తిస్థాయిలో దృష్టిసారించి సహాయ పునరావాస కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై సిఎం జగన్ శుక్రవారం వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ట్రైనీ కలెక్టర్ అపూర్వభరత్, డిఆర్‌ఒ ఎవిఎన్ఎస్.మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద పరిస్థితిపై వివరించారు. ఏలూరు జిల్లాలో 31 నివాసిత ప్రాంతాలు వరదముంపులో ఉన్నాయని తెలిపారు. వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో వరద ప్రభావం ఉందన్నారు. 31 నివాసిత ప్రాంతాలు ముంపునకు గురైనట్లు తెలిపారు. 2700 కుటుంబాలపై వరద ప్రభావం పడిందన్నారు. బాధితులను మూడు పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గతేడాది వరదలను దృష్టిలో ఉంచుకుని కొన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. వరద ప్రభావానికి గురయ్యే గ్రామాలకు మూడు నెలల ముందస్తు రేషన్ స్టాక్‌ను అందుబాటులో ఉంచడమే కాకుండా రేషన్ కూడా అందించామని తెలిపారు. వరదల కారణంగా పూర్తిగా స్తంభించే గ్రామాల్లో ఎఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒలను బాధితులకు బాసటగా నిలిచేందుకు అందుబాటులో ఉంచామని చెప్పారు. అవసరమైన మేర మందులను కూడా ఎఎన్ఎంల వద్ద ఉంచామన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల స్థాయివరకూ 24/7 పనిచేసే కంట్రోల్ రూములను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. మండల స్థాయిలో పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వరద సహాయ పునరావాస కార్యక్రమాల కోసం ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఫైర్ ఫైటింగ్ బృందాలు పనిచేస్తున్నాయన్నారు. గర్భిణులను, బాలింతలను గుర్తించి ముందుగానే సమీప పిహెచ్‌సి, సిహెచ్‌సికు చేర్చుతున్నామన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పునరావాస కాలనీల వద్ద ఎనిమిది చేతి బోర్లు, ఐదు లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. పాముకాటు విరుగుడుకు సంబంధించి మందులను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో తమ్మిలేరు, జల్లేరుపై కూడా వరద ప్రభావం పడిందన్నారు. లోలైన్ బ్రిడ్జిలను దాటకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పోలవరం నక్లెస్ బండ్‌పై కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో 93 వేల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయని ఇందులో 4,230 ఎకరాలు ముంపులో ఉన్నాయని వివరించారు.

గతేడాది దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం పెండింగ్

గత ఏడాది వరదలకు దెబ్బతిన్న 1280 కుటుంబాలకు పరిహారం అందించాల్సి ఉందన్న విషయాన్ని సిఎం జగన్ దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు. దీనిపై సిఎం స్పందిస్తూ సంబంధిత పరిహారాన్ని వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రస్తుతం వరద సహాయక చర్యలకు విడుదల చేసిన నిధులకు అదనంగా నిధులు మంజూరు చేస్తామని సిఎం చెప్పారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో అధికారులు మానవీయకోణంలో సహాయం అందించాలని కలెక్టర్లకు సిఎం తెలిపారు. సహాయ శిబిరాల నుంచి బాధితులు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతీ కుటుంబానికి రూ.రెండు వేలు, ఒక్కరుంటే రూ.వెయ్యి అందజేయాలన్నారు. కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. బాధితులకు 25 కేజీల బియ్యం, కేజి కందిపప్పు, లీటరు పామాయిల్, కేజి బంగాళదుంపలు, కేజి ఉల్లిపాయలు అందించాలన్నారు. వరద నీరు తగ్గాక పంటనష్టం వివరాలను నమోదుచేసుకొని రైతులకు బాసటగా నిలిచే చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎన్యూమరేషన్ జరగాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, ఇరిగేషన్ ఎస్ఇ కె.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి ఎన్.సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.రాము, మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ పాల్గొన్నారు.

కంట్రోల్ రూముల ఏర్పాటు

ఏలూరు:వరద బాధితులకు సహాయం కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామనిజిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి తెలిపారు. మరికొన్ని రోజులు అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో, ఎగువ ప్రాంతాల నుండి గోదావరి నదికి వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు స్పెషల్ బ్రాంచ్ ఆఫీస్ నెంబర్ 08812-230175, పోలవరం డిఎస్‌పి ఫోన్ నెంబర్ 7382623680, కుక్కునూరు సిఐ ఫోన్ నెంబర్ 919440796608, పోలవరం సిఐ ఫోన్ నెంబర్ 9440796663 ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా కంట్రోల్ రూమును గానీ, పైన పేర్కొన్న అధికారులను గానీ సంప్రదించాలని సూచించారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులు, హిందువులు, ముస్లింలు, అంబేద్కరిస్టులు, మహిళలు అందరూ కలిసి మండల కేంద్రంలోని హెచ్‌పి గ్యాస్ సమీపంలోని జాతీయ రహదారి వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ జి.సుందర్ సింగ్‌కి వినతిని అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్లో సభ నిర్వహించారు. ఈ సభకు యుపిఎఫ్ అధ్యక్షులు సాల్మన్ రాజు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు నేటూరి అప్పారావు అధ్యక్షత వహించారు. మణిపూర్ ఘటనపై ఒక మతానికి, ఒక కులానికి కాకుండా హిందూ, ముస్లిం, క్రైస్తవులు, అంబేద్కర్ వాదులు ఐక్యంగా ర్యాలీ నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మణిపూర్ సంఘటన అత్యంత హేయమైనదని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. భారతదేశంలో రాజ్యాంగ బద్ధంగా మతస్వేచ్ఛను కాపాడాలని పాలకులకు హితవు పలికారు. మణిపూర్‌లో అల్లర్లకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎఫ్ నాయకులు, గిరిజన సంఘం నాయకులు తెల్లం దుర్గారావు, ఐద్వా మండల కార్యదర్శి నేటూరి నిర్మల పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండండి

ఉంగుటూరు: మండలంలోని గ్రామాలలో కొంత మంది ప్రయివేట్ వ్యక్తులు రైతులను మభ్యపెట్టి దుక్కు గుళికలను యదేచ్ఛగా విక్రయిస్తున్నారని వాటిని కొనవద్దని మండల వ్యవసాయాధికారి బాలిన వెంకటేశ్ విజ్ఞప్తి చేశారు. నాట్లు వేసిన 15 నుంచి 45 రోజుల్లో వరి పొలాల్లో వేసుకుంటే దుబ్బు బాగా చేస్తుందన్నారు. రైతులకు 10 కేజీల డబ్బాలను ఎటువంటి లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. కిసాన్ పవర్ గ్రాండ్ పేరు మీద డబ్బాలను రైతులకు బిల్ ఇవ్వకుండా విక్రయిస్తున్నారన్నారు. రైతులందరూ ఈ విషయాన్ని గమనించి, బయట వ్యక్తుల దగ్గర వాటిని కొనవద్దన్నారు.

30న ఉచిత దంత వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం: స్థానిక బాపూజీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కోటేశ్వరరావు డి.కేదారేశ్వర రెడ్డి సంయుక్త కార్యదర్శి గోడ సత్యనారాయణలు శుక్రవారం తెలిపారు. 30న ఆదివారం స్థానిక సూర్య దంత వైద్యశాలలో డాక్టర్ సిహెచ్.శివరామ కుమార్ వైద్యశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలు ఈ దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మురుగు పోయేలా కచ్చాడ్రైన్లు

మండవల్లి: వర్షపు నీటి వల్ల వ్యాధులు ప్రబలకుండా కానుకొల్లు గ్రామంలో పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టామని సర్పంచి నాగదాసి థామస్ తెలిపారు. గ్రామంలో వర్షపు నీటితో నీట మునిగిన రహదారులను ఆయన పాలకవర్గంతో గ్రామంలో పర్యటించి పరిశీలించారు. అనంతరం వర్షపు నీరు పోయేలా పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం కచ్చా డ్రైన్లు తవ్వించారు. ఆయన మాట్లాడుతూ ఋతుపవనాల వల్ల ఐదు రోజులపాటు విస్తారంగా కురిసిన వర్షాలకు నీరు నిల్వఉండటంతో తొలగించాలని గ్రామస్తులు విన్నవించడంతో అందజేస్తున్నారు. దీంతో హుటాహుటిన మురుగు పోయేలా కచ్చా డ్రైన్లు తవ్వించామని తెలిపారు.

రమణక్కపేటలో మజుందార్ వర్ధంతి సభ

ముసునూరు: మజుందార్ 51వ వర్ధంతి వేడుకలు రమణక్కపేట సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ ఫ్రంట్ పార్టీ మండల కార్యదర్శి వేముల బక్కయ్య ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ మజుందార్ 51వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

శ్రీవారి ఆలయంలో షాపుల నిర్వహణకు వేలం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలోని షాపులకు వివిధ వ్యాపారాలు చేసుకునే హక్కుకు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. బహిరంగ వేలంలో హెచ్చు పాటుదారులను ఆమోదించి ఉన్నారు. తూర్పు వైపు ఉన్న షాపు నెం.10 హెచ్చుపాట రూ.లక్షా 42 వేలు, షాపు నెం.11 రూ.1.55 లక్షలు, షాపు నెం.19 రూ.1.10 లక్షలు, షాపు నెం.20 రూ.1.15 లక్షలు, షాపు నెం.23 రూ.2 లక్షల 16 వేలు, షాపు నెం.24 రూ.1.80 లక్షలు, శివాలయం వద్ద షాపు నెం.1 రూ.71 వేలుగా ఆమోదించిన్నారు.

జగనన్న కాలనీలోకి వరద నీరు

ఉంగుటూరు: మండలంలోని బొమ్మిడి, నల్లమాడు జగనన్న కాలనీ చుట్టూ వరద, వర్షం నీరు నిలిచిపోయింది. బొమ్మిడిలో 106 మంది గృహాలు నిర్మించుకున్నారు. ఆకాలనీ చుట్టూతా వరి పొలాలు, లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాలకు నీరు కాలనీ చుట్టూ చేరాయి. వీధుల్లో వరద, బురదలతో జనం అవస్థలు పడుతున్నారు. వరద నీరు దిగువకు వెళ్లేలా పంచాయతీ అధికారులు జేసీబీతో పూడిక తీయించారు. నల్లమాడులో ఇళ్ల చుట్టూ నీరు నిలిచిపోయి ఇంటి నిర్మాణ సామగ్రి నీటిలో ఉండిపోయింది.

ప్రకృతి వ్యవసాయానికి కిట్లు

చింతలపూడి: ప్రకృతి వ్యవసాయం చేయటానికి రూ.10,000 విలువైన కిట్లు ఎస్‌సి రైతులకు ఇస్తామని ఎంపిపి ఉన్నమట్ల ఎలిజా అన్నారు. రాఘవపురం గ్రామంలో పిఎం అజేయ పథకం కింద ప్రకృతి వ్యవసాయం చేయుచున్న షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు ప్రకృతి వ్యవసాయం చేయటం వల్ల ఆరోగ్యవంతంగా ఉండేవారన్నారు. రాను రాను రసాయన ఎరువులు, ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని దీంతో ప్రజలు అనారోగ్యం పాలౌతున్నారన్నారు. రసాయన ఎరువులు వండించే పంట కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటకు ఎక్కువ ధర పలుకుతుందన్నారు. ప్రతి సంవత్సరం పంటలలో మార్పులు చేయాలన్నారు. కాలంతో మారాలని, చిరుధాన్యాలు పండించాలని రైతులకు సూచనలు చేశారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

నూజివీడు రూరల్: విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జెఏసి నేత సిహెచ్.సత్యనారాయణ మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పే రివిజన్, పిఆర్‌సి త్వరతో అమలు చేయాలన్నారు. ప్రభుత్వంతో చర్చలు విఫలమైతే సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

చిన్నారి భవిత కార్యక్రమం నిర్వహణ

నూజివీడు రూరల్: యాదవ బజార్లో శుక్రవారం చిన్నారి భవిత కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.అంజనా లక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను సంరక్షించాలని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఆడపిల్ల పుట్టినరోజు నుంచి పొదుపు చేయటం మొదలు పెట్టాలన్నారు. అందువలన పాపకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పాపకు బేబీ కిట్ అందజేశారు.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లోని జూనియర్ కళాశాలలకు రెండవ శనివారం, ఆదివారం పబ్లిక్ హాలిడేస్‌లో విద్యార్థులకు ఎటువంటి క్లాసులు నిర్వహించరాదని ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.చంద్రశేఖర్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యామండలి యొక్క ఆదేశాలను విధిగా పాటించాలని కళాశాలల మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చర్చి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

ముదినేపల్లి: ఏసుక్రీస్తు ప్రభువు యొక్క ఆశీస్సులతో ఈప్రాంత ప్రజలందరికీ మంచి జరగాలని, పవిత్రమైన ఈదేవాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిపి దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పెదపాలపర్రు పంచాయతీ శివారు చినపెదపాలపర్రు శుక్రవారం జరిగిన చర్చి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన డ్రైడే డ్రైడే కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎం.ఏసుబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

16 మందిపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

వ్యవసాయ భూమిని ఆక్రమణ ప్రవేశించి టేకు, జామాయిల్, వెదురు చెట్లు నరికిన 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా గుడివాడ టౌన్ నివాసి అయిన కానరెడిన చంద్రశేఖర్ టి.నరసాపురం మండలం జగన్నాధపురం పంచాయతీ రాజుపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 227, 231లలో ఎకరా 275 సెంట్ల భూమి తన తాత ద్వారా సంక్రమించింది. సదరు భూమి మీద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు గతములో తనకు అనుకూలముగా ఆ భూమిలోకి ఎవ్వరిని ప్రవేశించరాదని ఉత్తర్వులు కూడా ఇచ్చినారని, ఈ క్రమంలో ఆ భూమిలో టేకు, జామాయిల్, వెదురు తోట సాగుచేస్తున్న నేపథ్యంలో ఈనెల 27న ఉదయం 9 గంటల సమయంలో అల్లంచర్ల రాజపాలెం గ్రామానికి చెందిన గొల్లపూడి ఆంజనేయులు, మరో 15 మంది పాలంలోకి అక్రమంగా ప్రవేశించి రూ.లక్ష విలువైన టేకు, వెదురు, జామాయిల్ తోటను నరుకుతున్న క్రమంలో చంద్రశేఖర్ గుమస్తా కాశర్ల పుల్లయ్య చూసి కొంతమంది గ్రామస్తులను తీసుకు వెళ్లగా నరికిన చెట్లను అక్కడే వదిలి పారిపోయినట్లు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రజల పక్షం ప్రగతికి పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ఐటిఐ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నూజివీడు రూరల్: ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను వివిధ ట్రేడుల్లో చేరాలనుకునేవారు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డి.భూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎస్‌సి పాసైన విద్యార్థులు జూలై 31 లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు సిఐటియు వర్క్‌షాప్

ఉంగుటూరు: సిఐటియు జిల్లా వర్క్‌షాపు ఈనెల 29న ఉంగుటూరులోని పాతూరి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అప్పారావు, కె.వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా స్థాయి సమావేశాలు ఉంగుటూరులో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని వారు తెలిపారు. జిల్లా సమావేశాలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 27 మండలాల నుండి ఎంపిక చేయబడిన 100 మంది ముఖ్య కార్యకర్తలు హాజరవుతారని వారు తెలిపారు.

సర్వేను త్వరగా పూర్తి చేయాలి

మండవల్లి: గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్ణీతంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఏలూరు జిల్లా డిఎల్‌డిఒ కె.పూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వేయర్లు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ కంఠాలలో నివసించే వారికి భూమిపై హక్కు కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకోసం జగనన్న భూహక్కు, భూ రక్ష అనే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్యాధులు సంభవిస్తే గ్రామాల్లో మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తమ్మిలేరు రిజర్వాయర్‌కు వరద పోటు

చాట్రాయి: మంకొల్లు గ్రామం వద్దనున్న తమ్మిలేరు రిజర్వాయర్‌లోనికి శుక్రవారం ఉదయం సమాచారం ప్రకారం 4,460 క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వస్తోందని ఎఇ పరమానందం తెలిపారు. రిజర్వాయర్ పూర్తి నీటి మట్టం 355 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 346.7 అడుగులుగా ఉందన్నారు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 3 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 1.690 టిఎంసిలుగా ఉందని పరమానందం తెలిపారు.

రహదారికి గండి

ఉంగుటూరు: రావులపర్రు - కోనాల ఆర్‌అండ్‌బి రోడ్డు రావులపర్రు - కాగుపాటి మధ్య కోతకు గురైంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో తోకలపల్లి మురుగు కాలువ, రాచూరు పంట కాల్వలు గట్టులను తాగుతూ నిండుగా ప్రవహిస్తున్నాయి. రైతుల పొలాల్లో మురుగునీరు వెళ్లేందుకు ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం రోడ్డు మధ్యలో తూరలు నిర్మించుకున్నారు. అక్కడ తోలకపల్లి కాల్వ గట్టు ఆరు కొంతమేర కోతకు గురైంది. ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, పంచాయతీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ మార్గంలో వాహనాలు రాకపోకలకు వెళ్లకుండా ఏర్పాటు చేశారు.

సిబ్బంది సంక్షేమానికి కృషి

ఏలూరు స్పోర్ట్స్: సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించి, మానసిక ఒత్తిడి లేకుండా విధులు నిర్వర్తించేలా కృషి చేస్తామని ఏలూరు జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి తెలిపారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం పోలీస్ సంక్షేమ దివాస్ (గ్రీవెన్స్) డేను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు తమకు శాఖాపరంగా ఉన్న సమస్యలను జిల్లా ఎస్‌పికి వినతి రూపంలో సమర్పించారు. సిబ్బంది సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్‌పి మేరీ తెలిపారు.

'మహిళల అక్రమ రవాణా నేరం'

కైకలూరు: బాలికలను, మహిళలను అక్రమంగా రవాణా చేయడం తీవ్రమైన నేరమని జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు అన్నారు. మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన స్థానిక వెలుగు ప్రాజెక్ట్ కార్యాలయంలో మహిళల అక్రమ రవాణా అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాల మీద అవగాహన పెంచుకొని సమాజంలో మహిళలపై జరిగే నేరాలను నిరోధించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

పిహెచ్‌సిని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - భీమడోలు

వాతావరణ మార్పుల నేపథ్యంలో రోగులకు సేవలందించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పూళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, భీమడోలు ఎంపిపి కనుమాల రామయ్య కోరారు. పూళ్ల పిహెచ్‌సి వేదికగా అభివృద్ధి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన ఎంపిపి మాట్లాడుతూ పూళ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పలువురు మన్ననలను పొందుతుందన్నారు. పిహెచ్‌సిలో సంస్థాగతంగా జరుగుతున్న ప్రసవాల సంఖ్య మరింతగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రం వైద్యులకు సూచించారు. మందులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సుఖ ప్రసవాలు జరిగిన తర్వాత చికిత్స పొందుతున్న బాలింతలను పరామర్శించారు. వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజువారీ వచ్చే రోగులు ఎదుర్కొనే సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మెరక చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీనికి అదనంగా పూళ్ల-ఎంఎం పురం రహదారి నుంచి ఆరోగ్య కేంద్రానికి చేరేందుకు ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్డును ఆధునీకరించి సీసీ రోడ్డుగా మార్చేందుకు ఎంపిపి లేదా జెడ్పి నిధులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ అంశంతో అందిస్తున్న వైద్య సేవలు నూరు శాతం అమలవుతున్నాయని తెలిపారు. తాజాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగంగా భీమడోలు గ్రామ సచివాలయం రెండు, మూడు పూళ్ల ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చాయని, అక్కడ సైతం తమ ఆరోగ్యకేంద్ర సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, పూళ్ల సర్పంచి దాయం సుజాత ప్రసాద్, కురెళ్లగూడెం సర్పంచి నాగ గౌతమితో పాటు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కల్యాణ మహేశ్వరి పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

ప్రజాశక్తి - భీమడోలు

పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు వృక్షాలను, జంతువులను కాపాడవలసిన ఆవశ్యకత ఉందని భీమడోలు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ డి.పోతిని తెలిపారు. ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలను పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

టి.నరసాపురం: ప్రతిఒక్కరూ చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని భూక్యా గోపయ్య సత్రమ ఫౌండేషన్ కన్వీనర్ భూక్యా వేణు గోపాల్ అన్నారు. మండలంలోని టి.నరసాపురం పంచాయతీలోని ఎస్‌ఆర్ నగర్ కృష్ణాపురం వెళ్లే మెట్ట కూడలి వద్ద ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జాతి మనుగడకు మొక్కలు దోహదపడతాయని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు మురళి, భూక్యా సత్రిబాబు, రాముడు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: పున్నమి హోటల్ దగ్గర ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీలావణ్య చేతుల మీదుగా ఆవు మామిడి మొక్కలు నాటె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సర్పంచి కుంచం సుబ్బలత సతీష్, ఎంఆర్‌ఒ, ఎండిఒ, పంచాయతీ ఇఒ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

ఉంగుటూరు: నారాయణపురంలో శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (ఎస్ఎఎస్‌జిడి కాలేజ్)లో శుక్రవారం 2022-23 విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా వార్షికోత్సవం, సీనియర్లకు వీడ్కోలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ టికె విశ్వేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటైన సభలో జిల్లా డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలో నిపుణులైన అధ్యాపకులతో ఉత్తమ బోధన అందుతోందన్నారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు..

కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు అంశాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభా పాటవాలు బహిర్గతం అవుతాయని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ సాగిరాజు జానకి రామరాజు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 50 వసంతాలకు సన్నాహం

అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల 50 వసంతాల వేడుకలు, అరవిందుని 150వ జయంతి వేడుకలు ఆగస్టు 12, 13 తేదీలలో ఆదే కళాశాలలో నిర్వహించనున్నారు. ఏర్పాట్ల గురించి సన్నాహక సమావేశం ఆగస్టు 1న మంగళవారం సాయంత్రం 4 గంటలకు కళాశాలలో జరుగుతుంది. కావున పూర్వ విద్యార్థులందరూ హాజరు కావలసిందిగా పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి బొమ్మిడి అప్పారావు కోరారు.

అధ్వానంగా చింతలపూడి - సత్తుపల్లి రోడ్డు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి - సత్తుపల్లి రోడ్డు అధ్వానంగా తయారై ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారింది. అడుగడుగునా గుంతలు, గజానికో గొయ్యిగా తయారైంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. రాత్రిపూట పామాయిల్, గ్రావెల్, ఇతర లోడులతో లారీలు చింతలపూడి పట్టణానికి వస్తుంటాయి. తెలంగాణ నుంచి వ్యాపార రీత్యా వాహనాలు వస్తుంటాయి. చింతలపూడి పట్టణం నుంచి గురుభట్లగూడెం రోడ్డు వరకూ గుంతలతో ప్రయాణం చేయాలంటేనే ప్రయాణీకులకు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి పెద్ద పెద్ద గుంతలు నీళ్లతో నిండిపోయి ద్విచక్ర వాహనదారులు వచ్చేవరకూ కనపడకపోవటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కనీసం గుంతలైనా పూడ్చాలని కోరుకుంటున్నారు. చిన్న చిన్న గుంతలు వర్షానికి పెద్దవై ప్రమాదకరంగా మారాయి.

గుంతలైనా పూడ్చండి..

ఆర్‌వియస్ నారాయణ, సిపిఎం మండల కన్వీనర్

చింతలపూడి - సత్తుపల్లి రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణీకులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గుంతలైనా పూడిస్తే ప్రయాణీకులకు మేలు జరుగుతుంది. ప్రమాదాలు తగ్గించవచ్చు. అధికారులు స్పందించాలి.

అర్హులకు లబ్ధి చేకూర్చేందుకే 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని గొల్లపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి బొకినాల వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు 12 రకాల ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వి.వి.విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పోలవరం: గడ్డపల్లి గ్రామసచివాలయంలో ఏలూరు జిల్లా ఎంపిపి సంఘం అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.శ్రీను, జడ్‌పిటిసి కుంజం హేమ కుమారి పాల్గొన్నారు.

డ్రైయినేజీ నిర్మాణానికి చర్యలు

మండవల్లి: అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఎస్ఆర్ డి.సత్యనారాయణ తెలిపారు. ఇస్రాయిలు నిర్మించిన వద్ద వర్షపునీరు, రోడ్డుపైకి చేరుకున్న మురుగునీటిని జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

తమ్మిలేరు వద్ద అప్రమత్తంగా ఉండాలి

ముసునూరు: తమ్మిలేరు వద్ద వరద ఉధృతి అధికమవడంతో ఎటువంటి సాహసాలు చేయరాదని ఎస్ఐ ఎం.కుటుంబరావు ముసునూరు మండల ప్రజలకు సూచించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పరిధిలోని బలివే తమ్మిలేరు వద్ద గత మూడు రోజుల కిందట గండిపడడంతో ఎవరైనా తెలియక లోతు తక్కువగా ఉందని చిన్న పాటి ప్రమాదాలు కూడా కాని తెచ్చుకోరాదని తెలియజేశారు.

ముంపు ప్రాంతాల్లో పూడికతీత..

భీమడోలు: శివారు ప్రాంతాలలో ఉన్న కొల్లేరు సరస్సు ప్రాంతంలోని వందలాది ఎకరాల విస్తీర్ణంలో వరి పొలాలు ముంపుకు గురయ్యాయి. ముంపు నివారణకు కొల్లేరులోనికి నీటిని తరలించే మురుగు కాలువల బాగుచేత అవసరాన్ని అధికారులు ముందుకు తీసుకొచ్చాయి. భీమడోలు మండలంలో నిర్మితి విశాఖ 450 ఎకరాల విస్తీర్ణంలో వరి పొలాలు మునగగా, తాజాగా పెరుగుతున్న కొల్లేరు వ్యాక్ వాటర్ నేపథ్యంలో సదరు విస్తీర్ణం మరింతగా పెరిగే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ముంపులో ఉన్న పొలాల్లో నీరు తగ్గే అవకాశం లేకపోవడంతో సదరు పైరు పాడయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా, ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవిన్యూ ఇతర శాఖలను ఆదేశించారు. దీంతో సదరు శాఖలకు చెందిన అధికారులతో పాటు జిల్లా పంచాయతీ అధికారి, ట్రైని కలెక్టర్ భీమడోలు మండలంలోని ముంపుకు గురైన వరి పొలాలను గురువారం సాయంత్రం పరిశీలించారు. ఆదే నేపథ్యంలో లక్ష్మీపురం ప్రాంతంలో గుండుగొలను రెవెన్యూ పరిధిలోని 200 ఎకరాల విస్తీర్ణంలో గల వరి పైరు మునిగిపోవడానికి విశాఖ డ్రైనేజీ శాఖ విభాగంలో నమోదు కాని బొబ్బిలంక కోడు పూడుక పోవడం కారణమని గుర్తించారు. సమస్య పరిష్కారానికి రైతులు స్పందించారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సదరుకోడు ఆగడాల లంక రెవిన్యూ పరిధిలో ఉండగా ముంపు గురైన ప్రాంతం గుండుగొలను రెవెన్యూ పరిధిలో ఉండటంతో అధికారులు చర్యలు తీసుకునేందుకు అవకాశాలు లేకుండా పోయాయి. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు కోడు పొడవునా హద్దులు నిర్ణయించే జెండాలు పాతుతామని, ఆ తరువాత పూడికత కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చేపడతామని హెచ్చరించారు. దీంతో ముంపు బెడద తప్పుతుందని రైతులు ఉత్సాహభరితులు తెలియజేశారు. వీటన్నింటి నేపథ్యంలో స్పందించిన చేవల చెరువు ఆయకట్టు రైతులు, గ్రామపంచాయతీ స్వచ్ఛందంగా పూడికలను తీస్తామని, కోడుకు హద్దులు నిర్ణయించవద్దంటూ రాజకీయ వత్తిడితో, ఆక్రమణల కారణంగానే ఆ ప్రాంతంలో కొద్దిపాటి వర్షానికే ముంపు నిత్య కృత్యంగా మారిందని వ్యవసాయ అధికారులు సైతం నిర్ధారించారు. ఏది ఏమైనా ఎట్టకేలకు శుక్రవారం ఉదయం నుంచి సదరు కోడు పూడికతీత పనులు ప్రారంభించారు. చేబెల చెరువు యాజమాన్యం నీటి ప్రవాహానికి అడ్డం లేని విధంగా పూడికతీత తీసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మాట్లాడుతున్న వెలుగు ఎపిఎం రామకృష్ణ

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఆగిరిపల్లి: డ్వాక్రా గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలను బ్యాంకులోనే చెల్లించే విధంగా వెలుగు సిసిలు, విఒఎ చర్యలు చేపట్టాలని, లేని యెడల వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆగిరిపల్లి వెలుగు ఎపిఎం బి.రామకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ఆగిరిపల్లి వెలుగు కార్యాలయంలో విఒఎలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నరసింగపాలెం, సగ్గూరు, తోటపల్లి గ్రామాల్లోని పిన్ పాయింట్‌ల వద్ద జరిగిన అవకతవకలు గురించి వివరించారు.

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, జంగారెడ్డిగూడెం
ఐ.ఎ.నెం.388/2023, ఓ.ఎస్.నెం.126/2022
మధ్య:
శ్రీమతి కాళింగి భద్రకాళి ...వాది
మరియు
శ్రీ ధర్మాలకోట దుర్గా శంకర్ వగైరాలు ...ప్రతివాదులు
టు: ప్రతివాదులు:
1) శ్రీ ధర్మాలకోట దుర్గా శంకర్, H/o. లేటు వెక్కంటి పుష్పలత, హిందూ, పు., వ.58 సం॥లు, హైస్కూలు దగ్గర, అశ్వారావుపేట రోడ్డు, జంగారెడ్డిగూడెం (V&M), ఏలూరు జిల్లా.
2) శ్రీమతి వలసపల్లి అఖిల @ ధర్మాలకోట అఖిల, భర్త: జగదీష్, స్త్రీ, వ. 32 సం॥లు, నాచారం గ్రామం, పోస్టు, దమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
3) శ్రీ ధర్మాలకోట నిఖిల్, తండ్రి: దుర్గా శంకర్, పు., వ.35 సం॥లు, హైస్కూలు దగ్గర, అశ్వారావుపేట రోడ్డు, జంగారెడ్డిగూడెం (V&M), ఏలూరు జిల్లా.
ఈ నంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లను రిజిస్టరు పోస్టు ద్వారాను, కోర్టు వారి ద్వారాను, ఎన్నిమార్లు పంపించినను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుచున్నందున తేది 29-08-2023 సమయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు న్యాయవాది వారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
మోదేపల్లి నాగులు
జంగారెడ్డిగూడెం. అడ్వకేట్, జంగారెడ్డిగూడెం.
29-07-2023. సెల్: 96407 19598

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 410/2022, ఓ.ఎస్.నెం. 472/2022
పిటీషన్:
పిటిషనరు/వాది: మేకల కృష్ణ, తండ్రి: వెంకటస్వామి, R/o. చేతుపూడి, భీమవరం మండలం.
మరియు
రెస్పాండెంట్లు /ప్రతివాదులు:
1) మెరిపె గంగాధర్, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 35 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
2) మెరిపె నరసింహారావు, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 30 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
3) నేరెళ్ల బాల వెంకట నాగమణి, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 38 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
4) మెరిపె హైమవతి, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 28 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
పై నంబరు పిటీషనులో పిటీషనరు అయిన మేకల కృష్ణ రెస్పాండెంట్లు అయిన మెరిపె గంగాధర్, మెరిపె నరసింహారావు, నేరెళ్ల బాల వెంకట నాగమణి, మెరిపె హైమవతి అను మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ విషయమై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున, పై దావా విషయంలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ది.14-08-2023 తేదీన ఉదయం గం॥ 10:00 ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై వారితో మనవి చేసుకోవలెను. లేనిచో సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ : 14-08-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పాకా రమేష్ బాబు
కట్టా మాలతీలత
భీమవరం, అడ్వకేట్స్, భీమవరం.
28-7-23. సెల్: 97018 42726

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 472/2022
పిటీషన్:
వాది: మేకల కృష్ణ, తండ్రి: వెంకటస్వామి, R/o. చేతుపూడి, భీమవరం మండలం.
మరియు
ప్రతివాదులు:
1) మెరిపె గంగాధర్, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 35 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
2) మెరిపె నరసింహారావు, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 30 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
3) నేరెళ్ల బాల వెంకట నాగమణి, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 38 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
4) మెరిపె హైమవతి, తండ్రి: (లేటు) మరియదాసు, వయసు 28 సం॥లు, R/o. గండిబిల్లు, ఆర్.సి.ఎం. చర్చి దగ్గర, గొల్లవానితిప్ప, భీమవరం మండలం.
పై నంబరు దావాలో వాది అయిన మేకల కృష్ణ ప్రతివాదులైన మెరిపె గంగాధర్, మెరిపె నరసింహారావు, నేరెళ్ల బాల వెంకట నాగమణి, మెరిపె హైమవతి అను మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ విషయమై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున, పై దావా విషయంలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ది.14-08-2023 తేదీన ఉదయం గం॥ 10:00 ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై వారితో మనవి చేసుకోవలెను. లేనిచో సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ : 14-08-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పాకా రమేష్ బాబు
కట్టా మాలతీలత
భీమవరం, అడ్వకేట్స్, భీమవరం.
28-7-23. సెల్: 97018 42726

CHANGE OF NAME
I, KATTA CHIRANJEEVI, S/o. VENKATESWARA RAO KATTA, R/o. D.No.3-43, M Nagulapalli (V), Dwarakatirumala Mandal, Eluru Dist A.P. Iam a resident of M Nagulapalli, holding Passport (No.J9211083) in that passport my name noted as KATTA CHINRANJEEVI but as per my Aadhar correct name spelling is KATTA CHIRANJEEVI. Hence I confirm and affirm that my correct name is KATTA CHIRANJEEVI should be considered for all purpose.

In The Court Of The Addl. Senior Civil Judge :: Eluru
I.P.No. 17/2022
Between:
Melam Naga Raju ...Petitioner
AND
Kakulapu Satish Kumar and 5 Others ...Respondents
R-3: Katamareddy Venkata Subramanyam, S/o. Pothuraju, Denduluru, W.G.Dist.
పై నెంబరు ఐ.పి.లో మీరు ఆర్3 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీకు అమలు జరగని కారణంచే ఈ పేపరు ప్రకటన ద్వారా అమలుకు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.25-08-2023వ తేదీన ఉ.10 గం॥లకు స్వయముగా గాని, మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షముగా విచారించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎం.కేదారి
డి.వి.అప్పారావు
ఏలూరు, అడ్వకేట్స్, ఏలూరు.
26-7-23. సెల్: 94401 11079